


# కరపత్రం

SINCE 2014

మంగళవారం నవంబర్ 25 2025 | సంపుటి : 2 | సంచిక : 51 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

**చదువుతోనే ఉజ్వల భవిష్యత్**

**కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్**

- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్ కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**కొడంగల్,నవంబరు 24 :**
మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్



కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం.

మిగతాద్ది 2 లో




## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

» విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
» అధికారులో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,నవంబరు 24 :**
రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చె÷-లలెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు.


మిగతాద్ది 2 లో



## కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు

**జనగాం:**
స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపుల ఆరోపణల నేపథ్యంతో తాను ఎట్టి పరిస్థితుల్లో రాజీనామా చేయబోనని సోమవారం అన్నారాయన. "నేను రాజీనామా చేయడం లేదు. నా రాజీనామా, ఉప ఎన్నిక గురించి ఆలోచించొద్దు.

2లో..



## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

**ముంబై,నవంబర్24 :**
భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

» కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
» గరేటర్ కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం




2లో..

**హైదరాబాద్,నవంబర్24 :**
జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు.

మిగతాది 2లో



## సుక్మా జిల్లాలో 15 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల:**
ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 15 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఐదుగురు మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబర్ వన్ బెటాలియన్‌లో చురుగ్గా పని చేస్తున్న నలుగురు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగతా మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పిలుపునిచ్చారు.



2లో..

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

» ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
» హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ,నవంబరు 24 :**
భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.



## కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

» అన్ని వివరాలతో అమలకు సన్నద్ధం
» జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ
» ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు
» అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

2 లో

**అమరావతి,నవంబర్24 :**
రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు.

## ఈఎస్ఐ ఆస్పత్రిలో ఘోరం.. ముగ్గురు కార్మికుల మృతి

**హైదరాబాద్:**
నగరంలోని సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్‌లో సోమవారం ఘోరం జరిగింది. ఆసుపత్రి బిల్డింగ్‌లో పనిచేస్తుండగా సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికులు మృతిచెందారు. ఈఎస్ఐ హాస్పిటల్ లోని ఎమర్జెన్సీ వార్డులో రెన్నోవేషన్ పనులు చేస్తుండగా స్లాబ్ ఉచ్చులు మీద పడ్డట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.






మిగతాది 2లో

## ఏదీ ఊరికే రాదు సైబర్ నేరాలపై సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్

02



## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

ఎకరం ధర రూ.137.25 కోట్లు

**హైదరాబాద్,నవంబరు 24 :**

## ముగిసిన ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ.. చంచల్‌గూడ జైలుకు తరలింపు



మిగతాది 2లో

# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

మొదటి పేజీ తరువాయి

16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు
ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

మొదటి పేజీ తరువాయి

89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ–మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.

## ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం
## సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి
### స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు

సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేందజ్రీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు.
ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ–మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

## వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్
### – రైతన్నా మీకోసం కార్యక్రమంలో మంత్రి అచ్చన్న

గత పాలకులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. పంట చేతికొచ్చాక ప్రతి సంవత్సరం తుఫానులు రావడంతో రైతులు నష్టానికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వాలని ధృడ సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. కృష్ణా జిల్లాలోని ఘంటశాలలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు అని తెలిపారు. రాష్ట్రంలో నూటికి 64 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారన్నారు.
రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని... ఆ బాధ్యతను తాము నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చంద్రబాబు రైతన్నా మీకోసం కార్యక్రమం పెట్టి రైతులను రోడ్డున పడేశారని ఒక వ్యక్తి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో నని కూడా లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ఒక స్టేట్‌మెంట్ ఇస్తే తాటికాయ అంత అక్షరాలతో పనికిమాలిన టీవీ, పేపర్లో రాస్తారని.. వాటిని రైతులు నమ్మేస్తారని జగన్ అనుకుంటే బాధేస్తోందన్నారు. ఆ వ్యక్తి ఇప్పుడే ఆకాశం నుంచి దిగి రాలేదని.. ఆ వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పాలించారంటూ జగన్ ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఐదు సంవత్సరాలు వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతులను రోడ్డును పడేశారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మన సీఎం చంద్రబాబును విమర్శిస్తుంటే బాధేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## తిరుమల ఘాట్ రోడ్డు కారు బోల్తా
## స్వల్ప గాయాలతో బయపడ్డ భక్తులు

తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో కారు బోల్తాపడి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారులోని భక్తులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది. తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని రెండో కిలోమీటర్ మైలురాయికి సమీపంలో ఈ ఘటన జరిగింది. కారు బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన కారు పక్కన ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో కారు పల్టీలు కొట్టి తలకిందులుగా పడిపోయింది. కారులో ఉన్న నలుగురు ప్రయాణికులను తమిళనాడుకు చెందిన భక్తులుగా గుర్తించారు. అయితే కారులో వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం కారణంగా ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారు బోల్తా పడి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో తిరుమల వెళ్లే భక్తుల వాహనాలకు మరింత ఆలస్యం ఏర్పడింది. ఈ ఘటనపై స్పందించిన అధికారులు వెంటనే ట్రాఫిక్ సమస్యను తీర్చారు. గాయపడిన భక్తులను ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. కారు బోల్తా పడింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీనంతో ఘాట్ రోడ్డు పై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారులో తమిళనాడు భక్తులు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. కారులోని వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## ముగిసిన ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ..
## చంచల్‌గూడ జైలుకు తరలింపు

మొదటి పేజీ తరువాయి

సినిమాల పైరసీ కేసులో నిందితుడు, ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు రవి ఐదు రోజుల పోలీస్ కస్టడీ ముగిసింది. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు అతడికి వైద్య పరీక్షలు చేయించి.. నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఐదు రోజుల కస్టడీలో రవి కీలకమైన విషయాలను వెల్లడించినట్లు సమాచారం.
రవిపై ఐదు వేర్వేరు కేసులు నమోదు చేశారని ఆయన తరపు న్యాయవాది శ్రీనాథ్ వెల్లడించారు. ఈ కేసుల్లో ఒక్కదానిలో మాత్రమే కోర్టు రిమాండ్ విధించి, విచారణ నిమిత్తం ఐదు రోజుల కస్టడీకి అప్పగించిందని ఆయన వెల్లడించారు. అయితే, కస్టడీలో రవి పోలీసులకు సహకరించలేదనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. రవి తరపు న్యాయవాదులు ఇప్పటికే కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరగనుంది.

## ఏదీ ఊరికే రాదు సైబర్ నేరాలపై
## సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

NothingIsFree ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ గురించి పరిచయం అవసరంలేదు. తాను ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చేలా మెలగడం ఆయన నైజం. పోలీస్ అధికారిగా నేరగాళ్ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించారు. ఆర్టీసీ ఎండీగా, ఆర్టీసీలో వినూత్న విధానాలను అవలంబించి, తానేంటో నిరూపించు కున్నారు. ఇక బెట్టింగ్‌యాప్స్‌కు వ్యతిరేకంగా ఆయన చేపట్టిన ప్రచారం ఉద్యమంలా సాగింది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల దాకా బెట్టింగ్ యాప్స్‌ను ప్రచారం చేసే వారి పాలిట సింహ స్వప్నమే అయ్యారు. తాజాగా హైదరాబాద్ నగర కమిషనర్‌గా సైబర్ నేరాలపై దృష్టిపెట్టరు. డేటా సేఫ్టీ గురించి తనదైన రీతిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ లో చేసిన వరుస పోస్ట్‌లు పలువుర్ని ఆకట్టుకుంటున్నాయి. నెట్టింట వైరల్‌గా మారాయి. డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉండటం ఒక ఆప్షన్ కాదు.. మీ భద్రతకు తప్పనిసరి! మీ డేటా.. మీ జీవితానికి సంబంధించిన అంశం. దాన్ని మీరు కాపాడుకోకపోతే మరెవ్వరూ కాపాడలేరు.

## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఎకరం ధర రూ.137.25 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊఓఆంకి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు.
కాగా, నియోపొలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్నదానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది. ఫ్లోర్స్ విషయంలో లిమిట్ లేకపోవడంతో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అటు ఓఆర్ఆర్‌కు ఇటు రాయదుర్గం ఐటి కంపెనీలకు దగ్గరగా ఉండటంతో కోకాపేట భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

## కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

స్పీకర్ నిర్ణయం తర్వాత కార్యాచరణ ప్రకటిస్తా. కడియం శ్రీహరి అంటే ఒక బ్రాండ్. దేశవ్యాప్తంగా నాకు గుర్తింపు ఉంది. నేను ఫ్లైట్ దిగితే అభిమానులు ఎదురొస్తారు" అని అన్నారాయన. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌కు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఇచ్చిన నోటీసుల గడువు ఆదివారం ముగిసింది. అయితే స్పీకర్ విధించిన గడువులోగా కడియం శ్రీహరి, దానం నాగేందర్ సమాధానం ఇవ్వలేదు. అయితే నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు తనకు కొంత వ్యవధి కావాలని ఈ నెల 21న స్పీకర్‌ను కడియం శ్రీహరి వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అయితే ఆయన చేసిన విజ్ఞప్తిపై స్పీకర్ నుంచి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి స్పందన వెలువడలేదు. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా స్పీకర్‌ను ఫోన్ ద్వారా గడువు కోరినట్టు ప్రచారం జరుగుతోంది.

## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

మొదటి పేజీ తరువాయి

కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

## కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

మొదటి పేజీ తరువాయి

సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికం గా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని
పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని చెప్పారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 25 2025

# రిసిన్ విష ఉచ్చు నుండి భారత ప్రజలను కాపాడిన నిఘా వర్గాలు

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

**రిసిన్ విష ఉచ్చు**

» తీవ్రవాదాన్ని మించిన భయంకరమైన కుట్ర




రిసిన్ రుచిలేని విషం. ఇది ఓ ముస్లిం మతోన్మాద వైద్యుడి చీకటి ప్రణాళిక
రిసిన్..ఈ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలి. ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన జీవ విషాలలో ఇది ఒకటి.

» దీని ప్రత్యేకత ఏంటంటే

దీనికి రుచి ఉండదు, వాసన ఉండదు.
మీ గ్లాసు నీటిలో కలిపినా అసలే ఏర్పడదు.
మీరు కలలో కూడా అనుమానించలేరు.
మృత్యువు మీ ఆహారం రూపంలో వస్తుందని ఊహించలేరు.

చైనాలో MBBS చదివిన డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ అనే ఒక జిహాదీ,
తన వైద్య పరిజ్ఞానాన్ని మనుషులను బతికించడానికి కాదు, వేల మందిని చంపడానికి ఉపయోగించాలని నిర్ణయించుకున్నాడు.

అతనో సైకోపాత్ కాదు, అతనో ఉగ్రవాది.

సులభంగా దొరికే ఆముదం గింజల నుండి రిసిన్‌ను ఎలా సేకరించాలో, దానిని ఎలా శుద్ధి చేయాలో అతనికి బాగా తెలుసు. తన జ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ చాలా కాలంగా ఆముదం గింజల నుండి రిసిన్‌ను తీస్తున్నాడు.

ఇది మాస్ పాయిజనింగ్. ఆయుధ తీవ్రవాదం కంటే ప్రమాదమైనది ఈ మాస్ పాయిజనింగ్ కుట్ర.
**ఈ కుట్ర లక్ష్యం నగరాలు.**

ఈ జిహాదీ ప్లాన్ ఎంత భయంకరమైందంటే !
ఢిల్లీ, అహ్మదాబాద్, లక్నో వంటి నగరాల్లో మంచినీరు లో, గుడి ప్రసాదాలలో ఈ విషాన్ని కలిపి, ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక విషప్రయోగాలతో సామూహిక జన హననం జరపడానికి ఈ ముఠా పాల్పడాలని చూశారు.

ఒక్కసారి ఈ విషం ప్రజల్లోకి చేరితే, అది ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక విషప్రయోగంగా చరిత్రలో నిలిచిపోయేది.
యాక్షన్ మొదలయ్యాక, వందలు, వేల మంది హాస్పిటల్స్ పాలై, ఏ కారణం లేకుండా చనిపోతుంటే, దేశమంతా భయంతో కుప్పకూలేది.

» డ్రోన్ లతో ఆయుధ డెలివరీ

డాక్టర్ సయ్యద్ ఒంటరివాడు కాదు. ఇతనికి సహచరులు మొహమ్మద్ సుహేల్, ఆజాద్‌లతో పాటు భారీ అంతర్జాతీయ సపోర్ట్ కూడా ఉంది.

» ISIS కనెక్షన్

వీరు టెలిగ్రామ్ ద్వారా ISIS హ్యాండ్లర్లతో నిరంతరం కోడ్‌లలో మాట్లాడుకునేవారు.

» పాక్ హ్యాండ్లర్స్

వీరికి ఆయుధాలు, నిధులు సమకూర్చింది పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్లు. ముఖ్యంగా డ్రోన్ల ద్వారా ఆయుధాలను వీరికి రహస్యంగా చేరవేసింది కూడా ఈ పాకిస్తాన్ హ్యాండ్లర్లే.

» ఇది కేవలం విషప్రయోగం కాదు. ఒక మత ఉగ్రవాద యుద్ధం

» దేవుడిలా వచ్చి ఆదుకున్న ATS

చీకటి ఎంత దట్టంగా కమ్ముకున్నా,
ఎక్కడో ఒక చోట వెలుగు ఉంటుంది. ఆ వెలుగే గుజరాత్ ATS (యాంటీ-టెర్రరిస్ట్ స్క్వాడ్).

నిఘా వర్గాల నుంచి అందిన చిన్న క్లూతో రంగంలోకి దిగిన ATS అధికారులు, ఛేదించ వీలుకాని అనుమానాస్పద సంభాషణలను, టెలిగ్రామ్ మెసేజ్‌లను డీకోడ్ చేశారు.
ఈ ముగ్గురు దుండగులను సరైన సమయానికి పట్టుకున్నారు.

అక్కడ రిసిన్ ఫ్యాక్టరీ లాంటి సెటప్‌ను చూసి, అధికారులు కూడా షాక్ అయ్యారు.
ఒక విషాదం జరగబోయే కొన్ని గంటల ముందు... గోల్ కీపర్ లాంటి ATS బంతిని గోల్ లో పడకుండా ఆపగలిగింది.

» మౌనంగా కాపాడే హీరోలు

మన దేశ భద్రతా సంస్థలు, యాంటీ-టెర్రర్ ఏజెన్సీలు చేస్తున్న పనిని మనం ఎప్పటికీ పూర్తిగా అర్థం చేసుకోలేం.
వారి పని ఒక గోల్ కీపర్ లాంటిది.

» వారు ఎన్ని గోల్స్ ఆపారో ఎవరికీ తెలియదు, కానీ ఒక్క గోల్ విఫలమైతే మాత్రం అందరికీ తెలిసిపోతుంది

ఈ రిసిన్ కుట్ర, గత పదేళ్లలో మన ఏజెన్సీలు భగ్నం చేసిన ఎన్నో కుట్రలలో ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే.
దేశాన్ని మౌనంగా కాపాడుతున్న మన ATS, నిఘా వర్గాలకు భారత ప్రజలందరూ సలాం చేస్తున్నారు.

## వడ్డ కురుమ సంఘం సమావేశం

### » అభివృద్ధి, సేవలపై చర్చ



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గంలోని చెంగిచెర్ల బీరప్ప గుడి ప్రాంగణంలో వడ్డ కురుమ సంఘం ప్రత్యేక సమావేశం జరిగింది. గౌరిగే నర్సింహా కురుమ GNK నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. గుడి అభివృద్ధి, సమాజ సేవ, సభ్యుల సమస్యలు, భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమాజ ఐక్యతను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని సంఘ నేతలు తెలిపారు.


## అల్వాల్ లో స్పీడ్ డ్రైవింగ్

### » అమాయకుల ప్రాణాలకు ముప్పు




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్‌లో అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఇటీవల పలువురు మరణించారు. సెల్ఫ్ డ్రైవింగ్‌లో పొరపాట్లు, డివైడర్లు, మెట్రో పిల్లర్లను ఢీకొట్టడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. తాజాగా అల్వాల్‌లో కారు దుకాణాలపైకి దూసుకురావడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సూచిస్తున్నా కొందరు రైడర్లు వేగాన్ని తగ్గించడం లేదని, ఇది ప్రాణాల మీదకు తెచ్చుకుంటోందని ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్ వాసులు ఇకనైనా వేగాన్ని తగ్గించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ప్రేమ పెళ్లికి యువతి పేరెంట్స్ ఒప్పుకోలేదని యువకుడు సూసైడ్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్‌లోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్లగూడలో ప్రేమించిన యువతి మోసం చేసిందని మదన్ యాదవ్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఓ యువతిని గత కొన్నేళ్లుగా ప్రేమిస్తున్న మదన్, ఆమె ఇంట్లో ప్రేమ పెళ్లికి నిరాకరించడంతో మనస్థాపానికి గురయ్యాడు. ప్రియురాలి పేరును చేతిపై పచ్చబొట్టుగా వేయించుకున్న మదన్, యువతికి ఇటీవల బావతో వివాహం నిశ్చయించడంతో తీవ్ర మనోవేదనకు లోనయ్యాడు. ఒకే కులానికి చెందినప్పటికీ ప్రేమ పెళ్లికి యువతి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో మోసపోయానని భావించి పురుగుల మందు తాగాడు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మదన్ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## స్కూటీ స్కిడ్ అయ్యి ఇద్దరు యువకుల మృతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ పీఎస్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. నేపాల్కు చెందిన కమల్ (20), దామర్ (16) అనే ఇద్దరు యువకులు ఘట్కేసర్ EWS కాలనీలో నివాసం ఉంటున్నారు. వారు స్కూటీపై భోగారం వెళ్లి, తిరిగి వస్తుండగా కొండాపూర్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి స్కిడ్ అయి కింద పడిపోయారు. ఈ దుర్ఘటనలో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## ఆటో వెనుక 'ఐ బొమ్మ రవి' పోస్టర్

### - వైరల్ అవుతున్న ఫోటోలు




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
బొల్లారం కేశవ పేట ప్రాంతంలో ఒక ఆటో వెనుక అతికించిన 'ఐ బొమ్మ రవి' పోస్టర్ స్థానికులలో, ప్రయాణికులలో ఆసక్తిని రేకెత్తించింది. ఆటో డ్రైవర్ తన వాహనంపై ఈ ప్రత్యేక పోస్టర్‌ను ఉంచగా, దానిని చూసినవారు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది వైరల్‌గా మారింది. ఈ సంఘటన తెలంగాణ రాష్ట్రంలో చోటుచేసుకుంది.

## శామీర్ పేట్ లో కారు దగ్ధం

### - ఒక వ్యక్తి సజీవ దహనం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. శామీర్పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటల ధాటికి కారు డోర్లు లాక్ అవ్వడంతో డ్రైవర్ బయటకు రాలేక సజీవదహనమయ్యాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాన్ని వెలికితీసారు.

## విద్యార్థి జీవితంలో క్రీడలు చాలా కీలకం






**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెటుపల్లి లోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అథ్లెటిక్ పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు.
క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, గ్రామీణ ప్రాంతాల ప్రతిభను వెలికితీయడానికి ఇవి దోహదపడతాయని ఆయన అన్నారు. క్రీడల్లో కృషి చేస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎలేటి ముత్యంరెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు. నిర్వాహకులను, కోచ్‌లను ఆయన అభినందించారు.

## ట్రాఫిక్ బాధలతో ప్రతాపసింగారానికి తరలివెళ్తున్న ప్రజలు




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
నగరంలో ఇరుకైన రోడ్లు, ట్రాఫిక్ సమస్యలతో విసిగిపోయిన ప్రజలు విశాలమైన సిటీ శివారు ప్రతాపసింగారానికి తరలివెళ్తున్నారు. నగరానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇన్ఫోసిస్, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉండటం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ప్రయాణ సౌకర్యాన్ని పెంచుతోంది. ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ స్కీం కింద 130 ఎకరాలను సేకరించి అభివృద్ధి చేస్తుండటంతో ఈ ప్రాంతంలో డిమాండ్ గణనీయంగా పెరిగింది.

## లారీ, ద్విచక్ర వాహనం ఢీ

### - ఒక వ్యక్తి మృతి



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 63 పై లారీ, TS 02ED 4398 నంబర్ గల ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మరణించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి విచారణ జరుగుతోంది.

## మహిళల సర్వతోముఖాభివృద్ధి

### - ప్రభుత్వ లక్ష్యం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**
రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల సర్వతోముఖాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని తెలిపారు. కోరుట్ల మండల కేంద్రంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ఆయన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం

తెలుగు సినిమా రంగంలో మరో విషాద సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం చెందారు. మాస్ మహరాజా రవితేజ కెరీర్ ప్రారంభ దినాల్లో ఆయన హీరోగా తెరకెక్కిన సినిమా 'మనసిచ్చాను'. సిహెచ్ సుధాకర్ నిర్మించిన ఈ సినిమాతో ప్రమోద్ కుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. తొలుత దర్శకత్వ శాఖలో పనిచేసిన రవితేజ ఆ తర్వాత పలు చిత్రాలలో చిన్న చిన్న పాత్రలు చేశారు. 1999లో ఆయన సోలో హీరోగా 'నీ కోసం' మూవీ వచ్చింది. ఆ తర్వాత కూడా కొన్ని సినిమాల్లో కీలక పాత్రలు పోషించిన రవితేజ... సోలో హీరోగా వచ్చిన రెండో సినిమా 'మనసిచ్చాను'. ఇందులో మణిచందన (ఓజీనితిఇఈరజీనిటజీనిజీ) హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాకు ముందు ప్రమోద్ కుమార్... 'చిటికెల పందిరి'లో ఆ చిత్ర కథానాయకుల్లో ఒకరైన ఆనంద చక్రపాణి పరిచయంతో నటించారు. ఆపైన దర్శకత్వం వైపే మొగ్గు చూపారు. రవితేజ హీరోగా 'మనసిచ్చాను' చిత్రాన్ని రూపొందించిన తర్వాత ఆయనకు మరే అవకాశం రాలేదు. అయినా సినిమా రంగంలోనే కొనసాగుతూ ఉన్నారు.

# వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో విద్యార్థుల గానం

**– బీజేపీ అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్**





**కరపత్రం ప్రతినిధి అందోలు**
వట్టిపల్లి మండలం పోతులబోగుడ మోడల్ స్కూల్ & కాలేజ్ లో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పూర్తి గేయాన్ని ఘనంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో అందరికీ స్ఫూర్తినిచ్చిన గీతమని, ప్రతి విద్యార్థి పూర్తి గేయాన్ని నేర్చుకుని గర్వంగా ఆలపించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూమయ్య, వట్టిపల్లి మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ అనిల్, అలాగే శివమూర్తి, వెంకట్రావు, రాజు, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మోడల్ స్కూల్ పరిధిలోని విద్యార్థులు వందేమాతరం 150 ఏళ్లు పురస్కరించుకుని పూర్తి గేయాన్ని ఆలపించగా, బీజేవైఎం అధ్యక్షుడు మఠం చంద్రశేఖర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించింది లేదు



**– పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి**
**– ఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 24:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్ ను డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులపై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయని, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐలని అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ భీమేష్, రమేష్, అనూష, ఉన్నారు.

# తన పెద్ద కొడుకు జ్ఞాపకార్థంతో బస్టాండ్ షెల్టర్ నిర్మించిన కుటుంబ సభ్యులు





**కరపత్రం ప్రతినిధి మంథని నవంబర్ 24**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన సామాజిక కార్యకర్త పిల్లి సత్తయ్య తన పెద్ద కొడుకు కీ"శే" సాయికిరణ్ గత సంవత్సరం మరణించడంతో నేడు సంవత్సరికం రోజున బస్సు షెల్టర్ నిర్మించి ఆదర్శంగా నిలిచాడు తమ కొడుకు జ్ఞాపకార్థం స్వంత ఖర్చులతో తమ నాలుగు రోడ్ల ప్రధాన కూడలిలో అయినటువంటి మంథని-గోదావరిఖని ప్రధాన రహదారిపై బస్ షెల్టర్ నిర్మించి ప్రజలకు అంకితం చేశారు సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ బస్ షెల్టర్ వర్షం%-%ఎండలలో ప్రయాణికులకు పెద్ద ఉపయంగా మారనుందని తెలిపారు,వాడ ప్రజలకు ఉపయోగపడే పని చేయాలని మా కొడుకు ప్రేమగా గుర్తుండాలని ఈ సేవ చేశాను అని తెలిపారు. అనంతరం సీట్లు,అరటిపండ్లు పంపిణీ చేశారు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవాభావాన్ని ప్రశంసించారు పోచమ్మ వాడ ప్రజలు ఈ కొత్త బస్ షెల్టర్ ప్రారంభించిన ఆయనకు కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోకచంద్ర ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఈ తల్లి కడుపు కోత కనిపించడం లేదా**
**-జిల్లా ఎస్పీకి ఫిర్యాదు**
**-న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎస్పీ**






**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

గత 50 రోజుల క్రితం బహుజన సమాజ్ పార్టీ అందోల్ నియోజకవర్గ నాయకుడు (క్లింకర యూట్యూబ్ ఛానల్ సీఈవో) అల్లే లోకచంద్ర (30) మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో కలకలం సృష్టించిందని, కాకపోతే ఆయన ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మోహన్ అన్నారు. సోమవారం మృతుడు లోకచంద్ర తల్లి అల్లె ప్రమీలతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బహుజన్ సమాజ్ పార్టీ బృందం వెళ్లి ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ లోకచంద్ర ఆత్మహత్యకు గల కారణాలను లిఖితపూర్వకంగా, అలాగే జోగిపేట పట్టణంలోని ఓ స్థల వివాదానికి సంబంధించిన పత్రాలను ఎస్పీకి అందజేయగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ ఈ కేసులో ఓ పోలీసు అధికారిని సస్పెండ్ చేయడం జరిగిందని, మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదును కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ఆత్మహత్యకు కారకులైన ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, ఇందులో విచారణ జరుగుతుందని త్వరలోనే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపినట్టుగా మోహన్ వివరించారు. కాగా ఆయన ఆత్మహత్యకు గల కారణాలపై పూర్తి విచారణ జరిపి మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ మోహన్ తెలిపారు. అవసరమైతే ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేసే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్, మృతుడి తల్లి అల్లే ప్రమీలలు తెలిపారు. ఎస్పిని కలిసిన వారిలో బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుధీర్, కార్యదర్శి అశోక్, అందోలు నియోజకవర్గ ఇంచార్జ్ బుచ్చయ్యతో పాటు మృతుడు లోక చంద్ర కుటుంబ సభ్యులు ఉన్నారు.

# గోశాలల కోసం గోరక్షకుల ఉద్యమం



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 24**
కరీంనగర్ జిల్లా లోని వివిధ మండలాలలో గోవులు విచ్చలవిడిగా తిరుగుతున్నయనీ ,చాలావరకు ప్రమాదాలు జరుగుతున్నాయనీ ఈ విషయంపై ఊట్కూరి రాధాకృష్ణ మాట్లాడుతూ వాటి వల్ల అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతు, కొంతమంది రైతులు పొద్దంతా రోడ్లపై విడిచిపెట్టి రాత్రి అయితే వాటి యొక్క దొడ్లలోకి చేరుస్తున్నారనీ , కొన్ని గోవులు మాత్రం రాత్రింబగళ్లు రోడ్లపై సంచరిస్తా ఉన్నాయనీ , కొంతమంది వాటిని తీసుకొని వెళ్లి కోతకు పంపిస్తు, వాటి వల్ల కొన్ని వేల కోట్ల సంపాదన దోచుకుంటున్నారనీ, తక్షణమే వాటికి గోశాలలు ఏర్పాటు చేసి ఆ గోవులను గోశాలలకు పంపించి రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం చేయాలని కోరుతూ ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

వెంటనే ఉన్నత అధికారులు స్పందించి మండలాలలో గోశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట విశ్వ హిందు పరిషత్ కార్యదర్శి పూనం మల్లేష్, జమ్మికుంట గోరక్ష ప్రముఖ దేవులపల్లి నవీన్ , తిరునగిరి జయకర్ , నిరూప్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# అందరికి స్ఫూర్తి దాత మంథని లో పాల తాత



**కరపత్రం ప్రతినిధి మంథని నవంబర్ 24**
ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొంది.. 81 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో రోగులకు నిత్యం ఉచితంగా పాలు అందిస్తూ పెద్దమనసు చాటుకుంటున్నారు పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన వసంత శర్మ ప్రతీ రోజూ ఉదయం తానే స్వయంగా పాల పంపిణీ చేయడం పై పలువురు ప్రశంసిస్తున్నారు పేదలు మాత్రం దేవుడు గా భావించడం ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని వసంత శర్మనుకొనియాడుతున్నారు.

# చీర్లవంచ గ్రామ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తా..

**– యువనాయకత్వానికి మద్దతు ఇవ్వండి**
**– టిఆర్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్ల వైష్ణవి**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
మధ్యమనేరు జలాశయంలో ముంపునకు గురైన చీర్లవంచ గ్రామ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్ల వైష్ణవి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ముంపు గ్రామ బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి పట్టించుకోలేదని,18 ఏండ్లు నిండిన యువతీ,యువకులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల ప్యాకేజీ ఇస్తామని చెప్పి మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని, ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు యువనాయకత్వాన్ని బలపరిచి గెలిపించినట్లయితే గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని, తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున చీర్లవంచ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని, విద్యావంతురాలినైన నన్ను గెలిపించినట్లయితే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– కార్మిక శాఖ పోస్టర్ ఆవిష్కరణ**





**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**భవన,ఇతర నిర్మాణ రంగ కార్మికులకు భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ**

భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద, సహజ బీమాను పెంచగా, దానికి సంబంధించిన పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తో కలిసి ఆవిష్కరించారు.కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా కొనసాగుతున్న ఆలయ అభివృద్ధి పనులు

**– డ్రిల్లింగ్ మిషన్ తో పనులు చేపట్టిన అధికారులు**
**–దక్షిణం వైపు గోడ నిర్మాణానికి అడుగులు**
**– భారీ యంత్రంతో పనులు**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో ప్రభుత్వం వేగం పెంచింది. ప్రధాన ఆలయం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ, ఆలయ ఈవో, ఇంజనీరింగ్ కార్యాలయం, నివేదన తయారీ భవనం, గోదాం, కళాభవన్, కళ్యాణ కట్ట తదితర నిర్మాణాలను అధికారులు గతంలో కూల్చివేశారు. సోమవారం ఆలయ దక్షిణం వైపు రోడ్డుపై చెన్నై నుండి తెప్పించిన బహుబలి డ్రిల్ మిషన్ తో అధికారులు పిల్లర్లు నెలకొల్పేందుకు పనులను ప్రారంభించారు. ఈ మిషన్ తో లోతుగా గుంతలు తీసి పిల్లర్లను నిలబెడతారు. భారీ మిషన్ తో పనులు చేపడుతుండగా అటువైపు ప్రజలు వెళ్లకుండా, ఎలాంటి అంతరాయం జరగకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు.